

# నూర్జహాన్ పెళ్లి

కొమరవోలు సరోజ

[కెనడా]

“నూర్జహాన్ పెళ్లట. వెళ్తున్నావా నువ్వు?” అడిగింది రాజీ లంచ్ టైమ్‌లో కనబడిన యుస్రాని.

“నేను ఇంకా ఆలోచించుకోలేదు. మా కమ్యూనిటీలో చాలామంది వెళ్లకపోవచ్చు.”

“ఏం, ఎందుకని?”

“బాగుంది మీ ప్రశ్న!” అదో రకంగా నవ్వి మళ్లీ తనే అంది యుస్రా - “మీ హిందువుల్లో అలా చేసుకుంటారేమో కానీ, మా ముస్లిమ్స్ అలా చేసుకోరు.” మా ముస్లిమ్స్ అనే పదాన్ని నొక్కి పలికింది యుస్రా.

“మరి భార్య బతికి ఉండగానే ఎందర్నో పెళ్లాడుతుంటారు మీ ముస్లిము మగవాళ్లు.” ‘మీ ముస్లిమ్ మగవాళ్లు’ అనే పదాన్ని అంతకు ముందు యుస్రా ‘మా ముస్లిమ్స్’ అని నొక్కి పలికిన దానికంటే వెయ్యి రెట్లు ఎఫెక్టివ్‌గా ఉండేలా నొక్కి పలికింది రాజీ.

ఈసారి విలాసంగా నవ్వింది యుస్రా.

“నవ్వుతా వేమిటి? జవాబు చెప్పు! ఇలా ఆడవాళ్ల కో రూలూ, మగవాళ్ల కో రూలూ అంటే ఒళ్లు మండుతుంది నాకు!” తనకు నచ్చని విషయాన్ని కళ్లలోనూ, మాట తీరులోనూ చూపించింది రాజీ.

“గొప్పదానివేలే! మగవాడు ఎన్ని పెళ్లయినా చేసుకుంటాడు, ఎంతమందితోనైనా తిరుగుతాడు - అందులోనూ ముస్లిమ్ మగవాడు” అంటూ అదేదో జోకులా విరగబడి నవ్వింది యుస్రా.

రాజీకి ఎంత కోపం వచ్చిందంటే, తను కూర్చున్న కుర్చీ తీసి యుస్రాని నాలుగు వడ్డిస్తే బాగుండు నన్నంత. కానీ లంచ్ టైమ్‌లో యుద్ధ వాతావరణం కల్పించకూడ దనుకుని సౌమ్యంగా మాట్లాడేందుకు ప్రయత్నిస్తోంది.

“అయితే మగవాళ్లకు లేని తప్పు ఆడవాళ్లకుమటుకు ఏమిటి, యుస్రా? ఇంత చదువుకున్నదానివి. ఇలా మాట్లాడవచ్చా!”

“చదువు సొసైటీలో నలుగురితో సమానంగా ఉండేందుకు చదువుకుంటాంగానీ, మన భాష, సంప్రదాయం, పద్ధతులూ మంటగలపడానికి కాదు. మీ హిందువులు నిముష నిముషానికీ మారిపోతూంటారు. కల్చర్‌కీ, పురాతన పద్ధతులకీ అసలు విలువ నివ్వరు!” యుస్రా ఎగతాళిగా అంది.

“మాటలు తిన్నగా రానీయ్! ఇప్పుడు మాట్లాడేది నూర్జహాన్ పెళ్లి గురించి. అన లా విషయం వదిలేసి హిందూ ముస్లిం పద్ధతుల గురించి వాదించుకోనక్కర్లేదు మనం. అసలు విషయం చెప్పు. నూర్జహాన్ పెళ్లి చేసుకోవటంలో తప్పేమిటి? దానికి మీ రందరూ సంతోషించాల్సింది పోయి ఇలా రాద్ధాంతం చేయడ మేమిటి?

“అ దేం నేరం కాదు. ఇతరులను నిందించటం అంతకంటే కాదు. మూడు పదులు నిండీ నిండకముందే కట్టుకున్నవాడు కర్మకాలి, అకాలంలో కాలం చేస్తే ఇంక ఆమె జీవితమంతా అలా ఉండాల్సిందేనా? నూర్జహాన్ వయసువారు ఇంకా పెళ్లి కానివారు మన ఆఫీసులో కూడా ఉన్నారు.”

"అది వేరే సంగతి. పిల్లలు పెరిగాక తను పెళ్లి చేసుకోవట మేమిటి?"

"చూడు, యుస్రా! నీ మాటలు నా కేం నచ్చుటంలేదు. ఆమె ఇష్టం, ఆమె పిల్లల ఇష్టం. పెళ్లే చేసుకుంటుందో, కామన్ లా ప్రకారం ఉంటుందో! అది ఆమె జీవితం. నువ్వు ఇలాంటి విషయాలు విన్నప్పుడు ఎప్పుడూ ఎదుటివారి కోణంలో నుండి ఆలోచించటం నేర్చుకో! చేతనైతే సహాయం చెయ్యి. ఇది ఇరవైఒకటవ శతాబ్దం. పూర్వంలా ఎవరూ ఉండరు. మరి నువ్వు 'మా ముస్లిమ్‌లు మా ముస్లిమ్‌లు' అంటూ రోజుకి వందసార్లైనా గుర్తు చేసుకుంటూ మా అందరికీ గుర్తు చేస్తూ మమ్మల్ని కూడా మరచిపోనివ్వకుండా చేస్తున్నావు. ఇక్కడ ఇన్ని మతాల వాళ్లం పని చేస్తున్నాం. ఒక్కసారైనా, ఒక్కరైనా వాళ్ల మతం గురించి నీలా మాట్లాడుతారేమో ఆలోచించు! నూర్జహాన్ ఆ విషయమే మాట్లాడ దెప్పుడూను. నువ్వు మరీ అంతగా సంప్రదాయా న్ననుసరించే దానివైతే, పూర్తిగా బురఖాలో ఉండక ఎందుకు ఉద్యోగం చేస్తున్నావు? ఎందుకు ఈ స్కర్ట్‌లూ, బ్లౌజ్‌లూ వేసుకుంటున్నావు?"

"నువ్వు మాట్లాడకు! మీ హిందువులు చీర కట్టుకోవటం, ఆ చీరకీ - బ్లౌజ్‌కీ మధ్య శరీర ప్రదర్శన ..." ఇంకా ఏదో అనబోయింది యుస్రా.

"షటప్, యుస్రా! నువ్వు నూర్జహాన్ పెళ్లికి వెళ్తే వెళ్లు, లేకపోతే మానుకో! నేను మాత్రం వెళ్లి తీరతాను!" బాధతో కూడిన స్వరంతో చెప్పి, "అర్థం పర్థం లేకుండా ఒకదానికి ఇంకొకటి ముడిపెట్టి మాట్లాడకు!" అని హెచ్చరించి, అక్కడ్నుంచి తన గదిలోకి వెళ్లిపోయింది రాజీ.

ఆ రోజు ఆ టాపిక్ వల్ల సరిగ్గా లంచ్ కూడా తినలే దామె.

యుస్రాకి అలాంటి ఫీలింగ్సేవీ లేవు కనుక తను తెచ్చుకున్న నాలుగు చపాతీలూ, ఆలూ గోబీ కూరా లక్షణంగా మైక్రోవేవ్‌లో వేడి చేసుకుని లాగించింది. ఆరెంజ్ జ్యూస్ కూడా సేవించింది.

'హు! ఏం మనుషులు వీళ్లు! మానవత్వం లేని మనుషులు! స్నేహితుల ఉన్నతిని ఓర్వలేని వీళ్లు స్నేహితులా!' బాధగా నిట్టూర్చి తన పనిలో లీనం అయిపోయింది రాజీ.

'ఈ హిందువులకు ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాదు - తమ పద్ధతీ, విలువలూ, కట్టుబాట్లూను: తన భర్త ఆనంద్‌ని 'అసీఫ్'గా తీర్చిదిద్దేటప్పటికి తన తలప్రాణం తోకకు వచ్చింది. అమాయకుడు - తను హిందూగా మారుతుం దనుకున్నాడు. ఈ సంగతులు తను రాజీకి ఎప్పుడూ చెప్పలేదు, చెప్పదు కూడాను. అసీఫ్ తన ప్రేమ పిచ్చిలో పడి తను చెప్పినవన్నీ చేశాడు. కానీ మతం దగ్గర కొచ్చేసరికి మాత్రం అతనికి తల్లిదండ్రుల మీదా, తాత ముత్తాతల మీదా , సంప్రదాయాలమీదా ఎక్కడలేని మమకారం పుట్టుకువచ్చింది. తను చాలా స్ట్రాంగ్ పెర్సనాలిటీ. తల్లీ తండ్రీ తనను మత విషయంలో అంత బలంగా తీర్చిదిద్దారు. 'యుస్రా! నువ్వు ఎవర్ని పెళ్లి చేసుకున్నా పరవాలేదు కానీ, వాడు ముస్లిమ్‌గా మారి తీరాలి! రోజుకు రెండు మూడు సార్లు నమాజ్ చేసి తీరాలి. ప్రతివారం మసీదుకు వెళ్లిరావాలి. ఖురాన్ కంఠోపాఠంగా నేర్చుకోవాలి. నువ్వు అలా



ఎప్పటికీ ఇక్కడే

జడ్జి : ఎప్పుడూ ఈ ఊళ్లోనే దొంగతనాలు చేస్తున్నావ్! కారణం?

ముద్దాయి : ఊరి ముందు 'మరోసారి దయచేయండి" అన్న బోర్డు సార్.

జడ్జి : అయితే "యావజ్జీవ జైలు" వేస్తున్నాను ఈ ఊళ్లోనే ఉండు.

మూల్లంగి నర్సిరెడ్డి.[పందలపాక]

చేయించగలిగితేనే 'ప్రేమ' జోలికి వెళ్లు. లేకపోతే బుద్ధిగా నేను తీసుకొచ్చినవాణ్ని పెళ్లాడు' - తండ్రి మాటలకు తను చిరునవ్వు నవ్వింది.

"నే నెవర్ననుకున్నారూ! మీ కూతురిని. శరీరంలో అణువణువునా ముస్లిమ్ రక్తం ప్రవహిస్తున్న మనిషిని!" చెప్పింది తను.

"నీ మొహం. ముస్లిం రక్తం, హిందూ రక్తం, క్రిస్టియన్ రక్తం అంటూ ఎక్కడా లేవు. ఇంకా చిన్నతనం పోలేదు నీకు. నీలాంటి యువత ముస్లిమ్ మతాన్ని నిలబెట్టాలి. కానీ ప్రేమా, దోమా అంటూ ఎవరిని పడితే వాళ్లను చేసుకుని నోరు మూసుక్కూర్చున్నారంటే మన మతం మనకు మిగలదు. జాగ్రత్త! మతం అంటే ఏమిటో, ముస్లిమ్స్ అంటే ఏమిటో నీ బుర్రలో ఎప్పుడూ దృఢంగా ఉండాలి. మాటలు పదునుగా ఉండాలి. ఎంత పదునంటే అల్లాఉద్దీన్ ఖిల్జీ కత్తికంటే పదునుగా ఉండాలి. నువ్వు ఏ దేశంలో ఉన్నా సరే, ఇది గుర్తుంచుకుని ప్రవర్తించు!"

మళ్లీ ఆయనే అన్నాడు - "ఎలాంటి వాడినైనా సరే ఇట్టే మార్చిపారెయ్యాలి!"

"తప్పకుండా చేస్తాను. లేకపోతే నేను మహమ్మద్ కూతుర్నే కాదు!" తను సవాల్ చేసింది.

తండ్రి ఇంకొక్కసారి తీవ్రంగా హెచ్చరిక చేశాడు - "నువ్వు మటుకూ ఇతర మతాలలో కలవటానికి వీలు లేదు!"


ఆ సమయంలో తండ్రి కళ్లలోని గర్వం, తీక్షమైన ఆ చూపులూ మాటలోని ఆ ఉద్వేగమూ తను ఏనాటికీ మరువలేదు. తండ్రి కోరికా, తన కోరికా తీరింది. ఆనంద్‌కి తను చెప్పింది - 'నేను కావాలో! మతం కావాలో నిర్ణయించుకోమని. చివరకు తనే గెలిచింది. మొదటగా ఆనంద్ అసీఫ్‌గా మారి ముస్లిమ్‌గా తనతో కలసి నమాజ్ చేస్తున్నప్పుడు తను పొందిన ఆనందం ఇంతవరకూ త నెన్నడూ పొందలేదు.

నూర్జహాన్‌కు తనంత బలమైన వ్యక్తిత్వం లేదు. ఎవ రేం చెబితే అది వింటూ ఉంటుంది. తమ ముగ్గురూ ఈ ఫార్మాస్యూటికల్ కంపెనీలో గత మూడు సంవత్సరాలుగా క్లర్క్స్‌గా పనిచేస్తూనే ఉన్నారు.

రాజీ త నేదో సంఘ సంస్కర్త ననుకుంటోంది. పిచ్చిమొహంది! తను ఎంత 'పవర్‌ఫుల్ లేడీ' అంటే ఆ మధ్య శివరాత్రీ, నవరాత్రీ! ఏదో హిందూ ఫెస్టివల్‌కి హిందూ దేవాలయానికి వెళ్లాలని ఉందని అసీఫ్ కోరాడు. అప్పుడూ తనే గెల్చింది. ఒక్కసారి నే నక్కడికి వెళ్తే తప్పు లేదులే అంటూ ఎంతో ప్రాధేయపడ్డాడు. కెనడాలో మంచు పర్వతమైనా ఎండవస్తే కరుగుతుంది గానీ, తన మనసుమాత్రం కరగదు. కాబట్టే అతన్ని పూర్తిగా పట్టించుకోవటం మానేసింది. ఆ రోజు అతణ్ణి ఒంటరిగా వదలకుండా నమాజ్ చేయిస్తూనే ఉంది. అత నేదో అడిగితే, "నమాజ్ చేస్తే నాకు తలనొప్పి తగ్గుతుంది. చెయ్యండి!" అని చెప్పింది.

తన మూడేళ్ల కొడుకు క్రిస్మస్ ట్రీ కావాలంటే వాణ్ని కూడా బ్రెయిన్ వాష్ చేసేసింది. అటువంటి తను ఈ రాజీ మాటలకు సై అంటుందా! వ్యక్తిత్వం లేని ఈ రాజీ, భర్త చెప్పినట్లు తోలుబొమ్మలా చేస్తూ, జీతం తీసుకువెళ్లి అతని చేతికిచ్చే ఈ రాజీ - తనను మారుస్తుందా! - తనలో తను అనుకుంటూ నవ్వుకుంది యుస్రా.

** ** **



"పెళ్లి కెళ్తున్నావా?" అడిగాడు జాన్‌ని విక్టర్.

"ఏ పెళ్లికి?"

"ఎన్ని పెళ్లిలున్నాయీ ఈ వారం! ఒక్కటేగా! బుష్రా, అదే నూర్జహాన్ కూతురు. పెళ్లికి తప్పకుండా రమ్మని మరీ మరీ చెప్పింది నూర్!" చెప్పాడు విక్టర్.

"అవును కదూ! మరిచిపోయాను నేను. నూర్ నాక్కూడా చెప్పింది తప్పక రమ్మని. ఈమధ్య ఈ కంపల్సరీ టాక్స్ రెండు వందలు కడుతుండటం వల్ల నా భార్య పెర్లీ గోల ఎక్కువైంది. నే నేమైనా మాట్లాడితే 'సెపరేట్' అవుదాం అంటుంది. విడాకు లంటోంది. నా మీద మోజు కూడా తగ్గినట్లుంది.

"ఇప్పు డిదే కారణం కనబడుతోంది. నిన్ననే ఒక లాయర్ని కలిశాం. లాయర్లు మటుకు బాగా డబ్బు చేసుకుంటారు. ఈ ద్రవ్యోల్బణం, నిర్బంధ పన్నుల వల్ల డబ్బు తగ్గిపోయి, నాలాంటివాళ్లు బాధల్లో ఉంటే ఆ బాధే లాయర్లకి ఆదాయం తెస్తోంది. దీంతోటి నా మనసు సరిగ్గా లేదు. నేను గనుక రాలేకపోతే నా తరపున సారీ చెప్పి, మరో గిఫ్ట్ కూడా ఇచ్చి విష్ చెయ్!" నవ్వలేక నవ్వుతూ చెప్పాడు జాన్.

ఆప్యాయంగా జాన్ భుజం తట్టాడు విక్టర్.

"నాక్కూడా త్వరలో ఆ పరిస్థితి వచ్చేట్లే ఉంది. మా ఇంట్లో కూడా వాతావరణం ఇట్లాగే మబ్బులు కమ్ముతుంది!" విక్టర్ కూడా తెచ్చిపెట్టుకున్న చిరునవ్వు నవ్వాడు.

వాళ్లిద్దరూ కూడా గత ఆరేళ్లుగా కలసి అక్కడ పనిచేస్తున్నారు. ఇద్దరూ ఒకే లాబ్‌లో పనిచేస్తూండటం వల్ల కొంతవరకూ సన్నిహితంగా ఉంటారు. ఒకరంటే ఒకరికి సద్భావం ఉంది. ఆ రోజు 'డిప్రెషన్'కి వాడే కొత్త మెడిసిన్ ని టెస్ట్ చేస్తున్నారు. అవి వాడినప్పుడు మనుషులు యాక్టివ్‌గా ఉంటారు. కానీ తప్పనిసరైతే తప్ప ఇలాంటివి వాడకూడదు. వాడినా క్రమంగా తగ్గించేసి ఏవో హాబీలు అలవాటు చేసుకుని తమ మనసుని తామే అదుపులో ఉంచుకోవటం అలవాటు చేసుకోవాలి.

తనకు ఈ మందులు వాడవలసిన అవసరం రాకుండా చూసుకోవాలి. ఎటాచ్‌మెంట్స్ తగ్గించుకోవాలి. లేకపోతే ఇంటి కెళ్లగానే మొదలు! బైబిల్‌లో మొదటి అధ్యాయం చెప్పినట్లు - డబ్బు తక్కువ! డబ్బు తక్కువ అని, క్రిస్మస్‌కి ఖరీదైన గిఫ్ట్ ఇవ్వలేదనీ, వేలంటైన్స్ డేకి మాంచి గులాబీలు డజను ఎనభై డాలర్లు పెట్టి కొనివ్వలేదనీ, విమానం మీద వెళ్లలేదనీ, వింటర్‌లో ఫ్లోరిడాకు ... - ఏదో ఒకటి ప్రాణానికి స్థిమితం లేకుండా. తను ఇండియన్‌ని చేసుకున్నా హాయిగా ఉండేది ఈ గొడవ లేకుండాను! - జాన్, విక్టర్‌లు వారి మనసుల్లో ఒకేలా అనుకున్నారు.

** ** **

రెండు రోజుల తరువాత "హాయ్, రాజీ!" పిలిచింది యుస్రా. ఈ రెండు రోజులూ రాజీ కాస్త ముభావంగా ఉండటం కనిపెట్టడం వల్లా, రెండో కా..ణం - యుస్రా తనకు తెలిసిన వార్తకు మసాలా వేసి చెబితే గాని నిద్రలేకపోవటం వల్లనూ.



టైటిల్స్!

ఓ ప్రొడ్యూసర్ దగ్గరకు తన చిత్రంలో నటించిన చిన్న రౌడీ పాత్రధారి,రెమ్యునరేషన్ ఇవ్వలేదనే కోపంతో వచ్చి "నిన్ను పొడుస్తాను,నిన్ను చంపుతా, నీ అంతుచూస్తా" అని కోపంగా వెళ్లిపోయాడు.

ఆ మాటలు విని మూడు సినిమా టైటిల్స్ దొరికాయని మహదానందపడ్డాడు ఆ ప్రొడ్యూసర్.

పి.ఎం. సుందరరావు,[విజయవాడ]

లంచ్ తినేసి మేగజైన్ తిరగేస్తున్న రాజీ, ఏమిటన్నట్లు తలెత్తి చూసింది.

"విన్నావా ఇది?"

"నువ్వు చెప్పందే ఎలా వింటాను!" నవ్వింది రాజీ.

"నూర్జహాన్ పెళ్లి చేసుకోవటంలేదుట. ఆ అబ్బాయితో తెగతెంపులు చేసుకుందిట! వాళ్ల అమ్మాయి బుష్రా పెళ్లట రమ్మనమని రాత్రి ఫోన్ చేసింది."

"ఓ! అదా! నాక్కూడా రాత్రి చెప్పింది నూర్!"

"మరి ఏం తెలీనట్లుంటా వేమిటీ?"

"బాగుంది! నువ్వేం చెప్పబోతున్నావో నా కెలా తెలుస్తుంది! నువ్వు మాటల మూటవి కదా!" నవ్వింది రాజీ.

యుస్రా తను కూడా నవ్వుతూ, "పళ్ల బుట్ట, పూల బుట్ట లాంటివి విన్నాం కానీ, మాటల మూట ఎప్పుడూ వినలేదే!"

"వినే దేముంది! పూలతో నింపితే పూల బుట్ట, పండ్లతో నింపితే పండ్ల బుట్ట అయినప్పుడు, మాటలతో నింపితే మాటల మూట అవుతుందిగా! మా తమ్ముడు నీలాంటి వాళ్లను చూస్తే 'మాటల మూట' అంటూ ఉంటాడు. అదే గుర్తొచ్చి సరదాగా అన్నాను!" చిరునవ్వుతో ముగించింది రాజీ.

యుస్రాయే మళ్లీ అడిగింది - "అయితే బుష్రా పెళ్లికి వెళ్తున్నావ్ కదా!"

"తప్పకుండా వెళ్తాను."

"నేనూ వెళ్తున్నాను. మా కమ్యూనిటీ వాళ్లు బోలెడుమంది వస్తున్నారు. నా ఐ యామ్ వెరీ హ్యాపీ!"

"ఎందుకు హేపీ! నూర్ పెళ్లి కేన్సిల్ అయినందుకా?"

"ఎగ్జాక్ట్లీ!"

"సిగ్గు కూడా లేదు నీకు అలా చెప్పడానికి!"

"నా కెందుకు సిగ్గు! నలభయ్యేళ్ల మనిషి - కూతురికి పెళ్లి చేయకుండా తను పెళ్లి చేసుకుంటానని చెప్పి ... పెళ్లికి పిలిచిన ఆమె సిగ్గు పడాలి. ఈమాట నువ్వు నూర్‌కి చెప్పాల్సింది."

"నేను నీలాంటిదాన్ని కాదు. ఆమె పెళ్లి చేసుకుంటే మొదటగా సంతోషించే వ్యక్తిని నేనే!"

"సరేలే! మనిద్దరికీ ఎప్పుడు అభిప్రాయాలు కలిశాయి కనుక! పోదాం, పద! టైమైపోతోంది!" లేచి నిలబడింది యుస్రా. తనూ లేచి పుస్తకం అవతలపెట్టి ఆమెతోపాటు నడవసాగింది రాజీ.

** ** **

అది హైవే సెవెన్ మీదున్న పెద్ద మసీదు. హాలులో నాలుగు వైపులా వీడియోలు అమర్చి ఉన్నాయి. మేడ మీద పెళ్లి కొడుకుకి మౌలానా ఏం చెబుతున్నాడో అవన్నీ స్పష్టంగా వినబడుతూ, కనబడుతూ ఉన్నాయి నలువైపులా. పెళ్లికొడుకు అంజామ్ చక్కగా, హుందాగా ఉన్నాడు. మెడలో చక్కటి గులాబీ దండ. అతను పెళ్లి కోసం స్విట్జర్‌లాండ్ నుండి వచ్చాడు.

ఆ పెద్ద హాలులో ఒకవైపు పెళ్లి కూతురు బుష్రా పద్దెనిమిదేళ్ల అందాల మెరుపు తీగ. ఎర్రని ఛమక్ ఛమక్‌మనే ఎంబ్రాయిడరీ చీరలో, మెరుస్తున్న కొత్త నగలతో, మేలి ముసుగుతో కూర్చుని ఉంది. ఆమె చుట్టూ ఎందరో స్త్రీలు కూర్చుని ఉన్నారు. ఫొటోలు తీసుకునేవారు తీసుకుంటున్నారు.

నూర్జహాన్ వచ్చి రాజీని సాదరంగా ఆహ్వానించి లోపలికి తీసుకువెళ్లింది. ఆ పెద్ద హాలుకి మధ్య పార్టిషన్ ఉంది. అందులో మగవాళ్లు కొందరు కూర్చుని ఉన్నారు.

మరెక్కడా మగవాసన లేదు. మేడ మీద జరిగే తతంగంలో మగవాళ్లు కనబడుతున్నారు.

మత గురువు చెప్పినట్లుగా చేశాడు పెళ్లికొడుకు అంజామ్. అతడు స్విట్జర్లాండ్‌లోని జూరిక్‌లో ఇంజనీర్‌గా ఉంటున్నాడు. అందమైన బుష్రాతో జీవితాన్ని ఊహించుకుంటూ ఊహాలోకంలో విహరిస్తున్నాడు. ఆ ఊహలు ఎంతో సంతోషాన్నిస్తున్నా యతనికి.

నిఖా కార్యక్రమం అయిపోయింది.

ఆ దంతా వీడియోల్లో నలువైపులా కనిపించింది. రాజీకి పెళ్లయినట్లే అనిపించలేదు. పెళ్లికూతురూ పెళ్లి కొడుకూ చెరొక హాల్లోనూ ఉండటం మూలంగా ఆమె కదేదో ఆడవాళ్ల పార్టీలా ఉంది కానీ. పెళ్లయిపోయింది. భోజనాలయ్యాయి. నూర్జహాన్ రాజీ కోసం ప్రత్యేకంగా వెజిటేరియన్ ఫుడ్ తయారుచేయించింది.

"నూర్!" పిలిచింది రాజీ.

"ఏమిటీ?"

"ఏమిటీ, నువ్వు రియాజ్‌తో తెగతెంపులు చేసుకున్నావట!"

"నే నతడిని కలవను."

"ఎందుకనీ?"

ఆమె ఏదో చెప్పబోతూండగా "నూర్జహాన్!" అని ఎవరో పిలవడంతో ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది. "తరువాత చెబుతాను" అంటూ ఆమె వెళ్లిపోయింది.

"నూర్జహాన్ ఎంత చక్కగా ఉంది! పెళ్లి కూతురైన కూతురుకంటే కూడా అందంగా ఉంది. అంత సింపుల్‌గా ఉన్నా ఎంత ఆకర్షణీయంగా

ఉంది!" అనుకుంటూ చూపు మరల్చలేకపోయింది రాజీ.

ఇంతలో హడావుడి, వధూవరులు ప్రార్థనకి బయలుదేరుతున్నారు. మొదటిసారిగా కలిసి నమాజ్ చేయబోతున్నారు - ఎవరో చెబుతున్నారు.

అప్పుడే అక్కడి కొచ్చాడో మనిషి. అందరూ వెళ్లిపోయే ప్రయత్నంలో ఉన్నారు కనుక ఎవరూ అంతగా పట్టించుకోలే దతన్ని.

బూస్రా, అంజామ్ కూడా అక్కడికి వచ్చారు. టోపీ పెట్టుకున్న పెద్దాయన కూడా వచ్చారు. ఆయన ఆ మనిషి కేదో చెబుతున్నారు. ఆ వచ్చిన మనిషి హఠాత్తుగా నూర్జహాన్ చేయి పట్టుకోవటం, బూస్రా తన మేలి ముసుగు తీసి తల్లి తల మీద కప్పటం కన్ను మూసి తెరిచేంతలో జరిగిపోయింది.

నూర్జహాన్‌కి షాక్‌లా ఉంది. అయోమయంగా అయిపోయింది ఒక్క క్షణం. తన పక్కన రియాజ్! అతని స్పర్శకు ఆమె దేహంలో విద్యుత్ ప్రవహించినట్లు అనుభూతి కలిగింది.

ఏమిటిదంతా! ఆశ్చర్యంగా ఉన్నదే!

తను పెళ్లికూతురైందే! సిగ్గుతో గులాబీ మొగ్గలా ముడుచుకుపోతోంది నూర్జహాన్. ధైర్యంతో సంతోషంగా మందార పుష్పంలా వికసించింది బూస్రా మొహం.

"మేడ మీదకు పదండి! నమాజ్ చేద్దురుగాని" చెప్పారు టోపీ పెట్టుకున్న పెద్దాయన. ఆయనే మౌలానా.

రియాజ్ పక్కన నడుస్తూ వెళ్తున్న తల్లిని ఆనందంగా తేలికైన గుండెతో చూసింది బూస్రా. ఒకటికి పదిసార్లు అంజామ్‌కి థాంక్స్ చెప్పింది. అతని మేలు మరువలే నని చెప్పింది.

నమాజ్ ముగించి వస్తూంటే బూస్రా, అంజామ్‌ల మాటలు వినిపించాయి నూర్జహాన్‌కి.

"జనాలు డ్రెస్‌లూ, భోజనాలూ పట్టించుకున్నంతగా వీడియోల గురించి పట్టించుకోలేదు. ఆ చూసినవాళ్లు కూడా 'నిఖా' జరిగేటప్పుడు వధూవరుల పేర్లు సరిగ్గా వినిపించుకోలేదు" చెప్తోంది బూస్రా.

"పైన కూర్చున్న మగవాళ్లు మాత్రం ఒకసారి అడిగారు. ఏదో పొరపాటున చదివారని సర్ది చెప్పాం. ఎదురుగా నేను పెళ్లికొడుకు అలంకరణలో ఉండటం వల్ల ఎవరూ సందేహించలేకపోయారు. ఆంటీనీ; అంకుల్ని అలా చూస్తుంటే ముచ్చటగా ఉంది. దె లుక్ నైస్ టుగెదర్!" చెప్తున్నాడు అంజామ్.

"అవును. కానీ మీ సహకారం లేకపోతే ఏమీ జరిగి ఉండేది కాదు. అమ్మ అయితే రియాజ్ అంకుల్ అసలు పెళ్లికి రాలేదనుకుంది!"

నూర్జహాన్, రియాజ్ బూస్రా దగ్గరకు వచ్చారు.

"ఎందు కిలా చేశావు? ఇప్పుడు నీకు పెళ్లవుతుందా! కమ్యూనిటీలో అనవసరమైన ప్రాబ్లెమ్ తీసుకువచ్చావ్!"

"కమ్యూనిటీ లేదూ, సొసైటీ లేదూ! ముందు మన సుఖం, సంతోషం మనం చూసుకోవాలి. నువ్వు బాధలో ఉన్నప్పుడు వీళ్లెవరూ ని న్నాదుకోలేదు. ఈ ఎనిమిదేళ్ల నుండీ మా కోసం



### చెప్పానండి

"చూడు సుబ్బారావూ! మీవాడు అందరి వద్దా నన్ను అనుకరిస్తూ నాలాగా ప్రవర్తిస్తున్నాడట అలా చెయ్యవద్దని చెప్పమన్నానా?"

"చెప్పేనండీ బాబూ! అలా 'మూర్ఖుడి'లా ప్రవర్తించవద్దని!"

"ఆ????"

జి. వెంకట్రావు,[వి.సావరం]

పడ్డ కష్టాలు చాలు! అంకుల్ రియాజ్ మంచి మనిషి. నువ్వు అనవసరంగా బ్రేకప్ చేసుకున్నావు. అందుకు నేనే వెళ్లి నా ప్లాన్ అంతా చెప్తే, ఆలోచించి సరే నన్నారు. చెల్లెలూ, తమ్ముడూ ఇంకా చిన్నవాళ్లు కదా! వాళ్లు యూనివర్సిటీకి వచ్చేసరికి నువ్వు మళ్లీ స్థిరపడతావు. నా కిప్పుడు పెళ్లికి తొందర లేదు. నేను మెడిసిన్ చేశాక పెళ్లి చేసుకుంటాను. నాకు పెళ్లి ఎందుక్కాదు? నువ్వు పెళ్లి చేసుకుంటే నాకు పెళ్లి కాదా! అలాంటి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు!" చెప్పింది బూస్రా.

"అవును, ఆంటీ! ఇలాంటి కూతురుండటం మీ అదృష్టం. నేను పది కాదు, పాతికేళ్లయినా సరే వెయిట్ చేసి బూస్రాని పెళ్లి చేసుకుంటాను. చూస్తూ చూస్తూ ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం గల అమ్మాయిని వదులుకునేంత తెలివితక్కువ వాణ్ని కాదు!"

ఇంతలో నూర్జహాన్ పన్నెండేళ్ల కొడుకు రుస్తుమ్, పదేళ్ల కూతురు జుబేదా కూడా అక్కడికి వచ్చారు. బూస్రా ఇదంతా ముందుగానే వాళ్లకు చెప్పి ఉంచింది కనుక వాళ్లేం కంగారు పడకుండా ఐక్షీవట్టినట్లుగానే తల్లికీ, 'కొత్త' తండ్రికీ కంగ్రాట్యులేషన్స్ చెప్పారు.

అప్పటికే చాలామంది వెళ్లిపోయారు.

రాజీ చాలా సంతోషించింది. నూర్జహాన్‌నీ, రియాజ్‌నీ మనస్ఫూర్తిగా అభినందించింది. బూస్రా ధైర్యానికీ, ముందు చూపుకీ, చాకచక్యానికీ ఎంతగానో మెచ్చుకుంది. ఆమెనభినందించింది.

"అవునాంటీ! పెళ్లి నాకు కాదు అవసర మిప్పుడు. నే నింకా చదువుకోవాలి. మా అమ్మ తన బాధ్యత త్వరగా వదుల్చుకోవాలని నా పెళ్లి తల పెట్టింది. అది నాకు తెలును కానీ, మా అమ్మకు తోడు అవసరం. నాకంటే ఆవిడకు ఆ అవసరం ఎక్కువ. నాకు మంచి పెళ్లి కొడుకు లభించే సమయం దాటిపోలేదు. కానీ మా అమ్మకు ఇప్పటికే చాలా ఆలస్యమయింది. అందుకే ఇలా చేయాల్సివచ్చింది. కమ్యూనిటీలో రాక్షస మూకకి భయపడి రియాజ్ అంకుల్‌తో బ్రేక్ చేసుకుని, పెళ్లి వద్దని కచ్చితంగా చెప్పింది. అప్పుడు నేను బాగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాను. దానికి సహకరించి సహాయం చేసిన వ్యక్తి అంజామ్, అతని సహకారం లేకపోతే నే నేమీ చెయ్యగలిగేదాన్ని కాదు. మా అమ్మ కష్టంలో ఉన్నప్పుడు కానీ, డిప్రెషన్‌లో ఉన్నప్పుడు కానీ ఈ బంధువులనేవాళ్లు గానీ, స్నేహితులు గానీ ఎవరూ ఓదార్పు నివ్వలేదు. అటువంటప్పుడు త నెందుకు భయపడాలి! వాళ్లేం తనను పోషించటంలేదే! ఒక్క పైసా ఇవ్వటంలేదే!

"ఏ వయసులో ఉండవలసిన ముచ్చటా, సహచరులూ ఆ వయసులో ఉండాలి. లేకపోతే సైకలాజికల్‌గా చాలా ఇబ్బందిపాలవుతారు. ఫలితం రకరకాలుగా ఉంటుంది. ఆ రిజల్ట్స్ ఒక్కొక్కసారి చుట్టుపక్కల వాళ్లకు కూడా కష్టాన్ని కలిగిస్తాయి. మా నాన్న పోయినప్పుడే ఆయన కజిన్ సిస్టర్ కూడా పోయింది. ఆవిడకూ పిల్ల లున్నారు. అయినా ఆయన నాలుగు నెలలయ్యీ కాకముందే మళ్లీ పెళ్లి చేసుకున్నారు, పిల్లల్ని కూడా కన్నారు. మరి మా అమ్మ ఏం పాపం చేసింది ఆంటీ! ఎంతో మంచి మనిషి. కష్టపడి పనిచేస్తుంది. ఇతరులకు చేతనైన సహాయం చేస్తుంది. ఇదివరకైతే మమ్మల్ని పోషించడం కోసం స్కూల్ బస్సు కూడా డ్రైవ్ చేసింది. అది ఎంత రిస్కో తెలుసుగా! రెండున్నర ఉద్యోగాలు చేసేది. మగవాళ్లకంటే మా అమ్మ ఏ విధంగానూ తక్కువ కాదు. రియాజ్ అంకుల్ మా అమ్మకు కంప్యూటర్ క్లాస్‌లో పరిచయం అయ్యారు. ఆయన్ని భార్య వదిలేసింది - తన క్కావలసినంత డబ్బు ఆయన సంపాదించటంలేదని. మా అమ్మ డబ్బు మనిషి కాదు. ఆమెకు కావలసింది అనురాగం, ఆప్యాయతా, తోడూ-నీడా. అందుకే ఈ అవకాశాన్ని అమ్మ జారవిడుచుకోకూడదని నే నీ పని చేశాను" చెప్పింది బూస్రా.

రాజీకి బూస్రా చిన్న పిల్లలా అనిపించలేదు. హిమాలయాల కంటే ఎత్తైన మనిషిలా, జీవితాన్నే చదివిన గొప్ప పండితురాల్లా అనిపించి, మనసులోనే ఆ చిన్నారికి కోటి నమస్కారాలు చేసింది. కొంచెం ఆలస్యంగా పెళ్లికి వచ్చిన విక్టర్, జానలు ఈ విషయం తెలుసుకుని, సంతోషించి నూర్జహాన్, రియాజ్‌లను అభినందించారు.

అంజామ్ చెబుతున్నాడు రియాజ్‌తో - "అంకుల్! రేపే మీ హనీమూన్ ప్రయాణం. ఇవిగోండి టికెట్లు! హోటల్ రూమ్ కూడా రిజర్వ్ చేశాను."

వింటున్న రాజీ మనసు మరొక్కసారి ఆనందంతో పొంగిపోయింది. యుస్రా కనబడుతుందేమో నని చూసింది కానీ ఆమె ఆ దరిదాపుల్లో ఎక్కడా లేదు. 'వెళ్లిపోయిందన్నమాట!' అనుకుంటూ సంతోషంగా బయలుదేరింది రాజీ.

** ** **

"రాజీ! ఇండియా నుండి మీ నాన్నగారు ఫోన్ చేశారు ఇంతకుముందు. మీ పెద్దమ్మగారు పోయారట. ఆమె కర్మకాండ అంతా ఆమె బావగారి కొడుకు శంకర్రావు బాపట్ల నుండి వచ్చి యధావిధిగా చేశారట. ఇవ్వాళ పన్నెండో రోజట! నీకు చెప్పమన్నారు" ఇంట్లో

అడుగుపెడుతూండగానే చెప్పాడు రాజీ భర్త అనుకూల్.

"అయ్యో!" అని బాధపడుతూ బాత్‌రూమ్‌లోకెళ్ళి ఏడ్చి, తలారా స్నానం చేసి వచ్చింది రాజీ. ఆమె శరీరంలోనూ, మనసులోనూ ఏదో చెప్పలేని, తెలియని బాధ. ఇలాంటి వార్త వినగానే స్నానం చేస్తే కాస్త ఫ్రెష్‌గా, ప్రశాంతంగా ఉంటుందనీ, ఏడవడానికి బాత్‌రూమ్ అనువైన చోటనీ కాబోలు ఈ పద్ధతి అమలులోకి వచ్చింది అనుకుంది.

"దీపం పెట్టి నమస్కరించాలంటే ఆమె ఫోటో కూడా లేదే!" అనుకుంటూ మనసులోనే ఆమె రూపాన్ని తల్చుకుని దీపారాధన చేసింది. తను చూసి ఐదు నంవత్సరాలు దాటింది. తన తల్లి పోయినప్పుడు చూడటమే. తన తల్లికి స్వంత అక్క. పదేళ్ళకు పెళ్లి కావటం, పధ్నాలుగేళ్లకు వైధవ్యం ఆవిడకు ప్రాప్తించాయట. తనకు ఊహ తెలిసినప్పటి నుంచీ ఆవిడ చెల్లె లింట్లోనూ, తమ్ముళ్ల ఇళ్లల్లోనూ చాకిరీ చేస్తూండేది. కానీ నోరు పారేసుకునేది. ఆవిడకు స్వతంత్రంగా జీవించడానికి అవసరమైన డబ్బు లేదు. ఎవరి ఇంట్లోనూ ఇమడలేకపోయింది. ఆవిడను వేరుగా ఉంచి డబ్బు నర్దుబాటు చేయడానికి అవకాశం లేదు వాళ్లకి. ఎవరి కుటుంబాలు వాళ్లకే బరువై ఆ భారాన్ని అతి కష్టం మీద మోస్తున్నవారు ఈమెకు డబ్బు ఇవ్వటం అయ్యే పనికాదని ఎలాగో భరించారు.

ఎవరు వదుల్చుకున్నా చివరకు తన తల్లికీ, ఒక మేనమామకూ తప్పలేదు. రాముడు మామయ్యా తను పల్లెటూళ్లో కట్టించిన ఇంట్లో ఆవిడను ఉంచాడు. తన తల్లి కొంతకాలం వంట చేసి ఆవిడకుపంపేది. ఆ తరువాత ఆమెకు రోజూ హొటల్ నుండి భోజనం వచ్చే ఏర్పాటు చేశారు తల్లీ, మేనమామా కలిసి. బాధ్యత వల్ల ఆవిడను పోషించినా ఎవరికీ శాంతిలేదు, తృప్తి అంతకంటే లేదు. ఆవిడ నోటి ధాటికి ఎవరూ తట్టుకోలేకపోయారు. ఆమె ప్రత్యేకంగా తన నేమీ అనకపోయినా తన తల్లిని నానా మాటలూ అన్నందువల్ల తల్లి ఏడుపు కళ్లముందు మెదిలి తల్లి మరణానంతరం ఆవిడను తను చూడలేదు. ఇప్పు డాలోచిస్తే గుండె కలుక్కుమంటోంది.

ఆమె తనకు రకరకాల వంటలు వండిపెట్టేది. మరీ చిన్నప్పుడు గోరుముద్దలు తినిపిస్తూ చందమామను చూపిస్తూండేది. ఇంకా కొంతకాల మయ్యాక పిచ్చి బుడంకాయ్, పొలేరు వంకాయ్ కథలు చెప్పేది.

ఇంకా పది రోజులు గడిచాక తుక్కు బిళ్లక్కా, తుంగు బిళ్లక్క హాస్య కథలు చెప్పేది. తను ఇంకాస్త పెరిగాక ప్రతిరోజూ రాత్రి తను నిద్రపోయే వరకూ కాశీ మజిలీ కథలు చెబుతూండేది. ఆమె అఖండమైన పాండిత్యం కలది. ఆమె, తల్లి, ఒక మేనమామా తమకూ, తన తండ్రికీ అర్థం కాకుండా మాట్లాడాలంటే 'రామాధ్యాయ' అనే ఒక భాషలో మాట్లాడేవారు. ఆ పాండిత్యమంతా వారికి వారి తండ్రి నుండి నంక్రమించింది.

ఎంత పాండిత్యం ఉండీ ఏమి ప్రయోజనం! వైధవ్యం వల్ల పేదరికం, అందువల్ల ఇతరుల వంచన పడాల్సిరావటం, ఫలితంగా ఓర్వలేనితనంతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం. ఆవిడ తెలివంతా అడవిగాచిన వెన్నెల అయింది. ఆవిడ ఆవిధంగా కుటుంబ నభ్యులందరినీ బాధించడానికి కారణం అంత లేత వయసులో వైధవ్యం ప్రాప్తించడమేనని తన కిప్పు డనిపిస్తోంది. ఆవిడకు కనుక ఆ రోజుల్లో పునర్వివాహం చేసుంటే, లేక ఆవిడైనా చేసుకుని ఉంటే కుటుంబంలో బాధలుండేవి కాదు. ఆ బాధలు తల్చుకుంటే తన కిప్పుడు గుండె చెరువైపోతోంది. దానికి తోడు పేదరికం ఒకటి. మధ్యతరగతి కుటుంబం కూడా కాదు తన వారిది, చితికిపోయిన నంసారం.



కుక్కకాటుకి చెప్పుదెబ్బ

తన దగ్గరికి వచ్చి కుక్క కరిచిందని చెపుతున్న వ్యక్తిని చెప్పుతో ఎడ పెడా వాయించి

"కుక్క కాటుకు చెప్పు దెబ్బ. ఎలా ఉందీ వైద్యం" అడుగాడు డాక్టర్.

"బానే ఉంది కానీ అసలు కుక్క కరిచింది నన్ను కాదండి ఆ పక్కరూములో ఉన్నాడు పేషంటు." చెప్పాడతను బిక్కమొహమేసి.

బి. రాధాకృష్ణ గాంధీ [వరంగల్]

గుఱ్ఱం జాషువా గారు పేదరికం, అస్పృశ్యత తనను కాలనాగుల్లా వెంటాడాయని వ్రానుకున్నారు. పెద్దమ్మకు వైధవ్యం, పేదరికం కాలనాగుల్లా వెంటాడాయని తను చెప్పగలదు. ఆమె తను ఒకలాంటి నరకాన్ని నృష్టించుకుని ఇతరులకు మరొకలాంటి నరకాన్ని చవి చూపింది. అందుకే తనకు ఈరోజు నూర్జహాన్ కూతురు చేసిన పని ఎంతో నమంజనంగా కనిపించింది. లేకపోతే భవిష్యత్తులో ఎన్నో నమన్యలు తలఎత్తే అవకాశం ఉంది.

పెద్దమ్మ స్వంత చెల్లెళ్లూ, మేనకోడళ్లనీ - ఎవరినీ ఆనందంగా చూడలేకపోయింది. ఆవిడ నుందరకాండ పారాయణా, గీతా పారాయణా అంతా బూడిదలో పోసిన పన్నీరు చందమే అయింది. అలా ఎవరికీ కాకూడదు. ఎలాంటివాళ్లూ పరిస్థితుల ప్రాబల్యం వల్ల మారిపోతుంటారు. ఈ విషయం బాగా ఆలోచించే బూప్రా తల్లికి ముందు పెళ్లి చేసింది.

రాజీ కళ్లనుండి ఆనంద బాష్పాలొచ్చాయి.


"ఏమిటీ, ఏడుపా! ఎప్పుడూ ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు టపా కడుతూనే ఉంటారు. ఇహ నీ ఏడు పాపు!" అత నలా అనేనరికి పెత్తల్లి మీద ప్రేమ ఉప్పెనలా వచ్చి కన్నీళ్లు జలజలా రాలాయి.

"నరే, నరే! నా ఇంటి కరిష్టం! మీ నాన్నగారికి పని లేదు. పనిగట్టుకుని ఫోన్ చేయటం కూడానూ! లేచి భోజనం వడ్డించు!" కటువుగా చెప్పాడు. కేవలం పేరులో మాత్రమే అనుకూలమున్న రాజీ భర్త.

'అవును మరి, మనసులోని దుఃఖాన్ని పోగొట్టుకునేందుకు ఏడ్చే అర్హత కూడా తనకు లేదు. 'క్వాలిటీ లేని లైఫ్' ' మనసులో అనుకుంటూ రాబోట్‌లా మౌనంగా భోజనం వడ్డించసాగింది రాజీ.

"ఇది విన్నావా!" అడిగింది యుప్రా మామూలు ధోరణిలో.

"ఏది?"



"అదే, నూర్జహాన్ నంగతి !"

"ఏం, ఏమైంది నూర్జహాన్‌కి ?" చదువుతున్న న్యూస్ పేపర్లో నుంచి తలఎత్తకుండానే అడిగింది రాజీ.

"నూర్‌ని ఇంక జాబ్ చెయ్యవద్దని చెప్పాడట ఆమె ఇప్పటి భర్త !"

"అలా అనకు. ఆవిడ మొదటి భర్తకు విడాకులిచ్చినట్లు మాట్లాడకు. భర్తంటే చాలు !"

"నా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాను !"

"నరే, ఏదో కానీయ్ !"

"అందుకని వదిలేసిందట !"

"చిన్న నవరణ. జాబ్ చెయ్యవద్దనడం వేరు, అవనరం లేదనడం వేరూ. ఇంతకాలం కష్టపడింది కనుక నుఖపెట్టాలని అతని ఉద్దేశ్యం. మంచివాడు !" చెప్పింది రాజీ.

"అతని మొదటి భార్య ..." ఏదో చెప్పబోయింది యుస్రా.

"నూర్జహాన్ గురించి ఇక మాట్లాడకు. ఇంతకాలం విమర్శిస్తూనే ఉన్నావు. ఇప్పు డామె ఇక్కడ పని కూడా చేయటం లేదు. ఇం కేం చెప్పకు. నాకు వినాలని లేదు !"

"అది కాదు యుస్రా చేసిన పని నాకు నచ్చలేదు."

"యుస్రా! అనవనరంగా మంచి పని చేసిన వాళ్లను దుయ్యబట్టి లేనిపోని పాపాన్ని మూటగట్టుకోకు ! రోజుకి మూడుసార్లు నమాజ్ చేయగానే నరిపోతుం దనుకోకు. సాటి మనిషిని మనిషిగా చూడటం అలవాటు చేనుకో!" ఆమె జవాబుకి ఎదురు చూడకుండా వెళ్లిపోయింది రాజీ.

అనలే జ్ఞాపకాల వ్యథతో బరువెక్కిన హృదయం మరింత భారమై కొండంత బరువును మోస్తున్నట్లు నడవలేక అతి భారంగా అడుగులు వేస్తున్న రాజీకి మరోసారి కళ్లు నీటితో నిండి మనకబారినట్లయింది.



నగం జీతం కోసం !

మీ ఆవిడకు విడాకులిచ్చా వెందుకోయ్?

విడాకులివ్వక ముందు జీతం మొత్తం ఆవిడకే ఇవ్వాల్సి వచ్చేది ! ఇప్పుడో ఎంచక్కా నగం జీతం మాత్రం భరణంగా ఇస్తేచాలు బోలెడంత రిలీఫ్ !

అంగర గోపాలకృష్ణ,[మండపేట]

'రేపట్నుంచి నూర్జహాన్ రాదు' అనుకుంటే ఆమె గుండె మరింత బరువైపోతోంది. తన మననుకు దగ్గరగా వచ్చిన ఒకే ఒక మంచి స్నేహితురాలు. మరి ఆమె ఔన్నత్యానికి నంతోషించే తను ఎందుకు ఇంత బేలగా అయిపోతోంది ! గుండె దిటవు వరచుకోవాలి. కానీ ఏమిటిది ! క్షణ క్షణానికీ గుండె బరువు తను మోయలేనంతగా పెరిగిపోతోంది ! ముందుకు సాగలేదు. నడుస్తున్న చోట కూర్చుని కళ్లు మూనుకుంది రాజీ.

"నూర్జహాన్ రాజీనామా ఇచ్చింది, తెలునుగా ! మంచి మనిషి !" చెబుతున్నాడు జాన్‌తో విక్టర్.

"తెలును. ఆమె భర్త చాలా మంచివా డనుకుంటాను" చెప్పాడు జాన్.

"వాళ్ల అమ్మాయి మంచి తెలివైన పని చేసింది" అంటున్నాడు విక్టర్.

"అవును. కాలానికి తగిన తెలివితేటలు. మన సొసైటీలో కానీ, మ రే సొసైటీలో కాని అలాంటివాళ్ల అవనరం చాలా ఉంది" అంటున్నాడు జాన్.

వాళ్లు నడుస్తూ వెళ్తున్నారు. కొద్ది దూరంలో ఉన్న రాజీని వాళ్లిద్దరూ గమనించలేదు. కానీ ఆ మాటలు రాజీకి వినిపించాయి.

కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావూ కోరుకున్న సాంఘిక చైతన్యం, సామాజిక స్పృహ ఇలాంటివే. వారున్నప్పుడు వారిని అందలం ఎక్కించడానికి ఇష్టపడని నమాజం, నేడు వారి జయంతులను, శతజయంతులను ఆడంబరంగా జరుపుతోంది. ఇటీవల తానా పత్రికలో తను చదివిన వార్త గురజాడ జయంతి ఉత్సవం గుర్తొచ్చిం దామెకు. వెంటనే కన్యాశుల్కంలోని బుచ్చమ్మ కూడా గుర్తొచ్చింది. ఆనందంతో నన్నని చిరునవ్వు విరిసింది రాజీ పెదవుల మీద. 'నూర్జహాన్ !' అనుకుంటూ నెమ్మదిగా లేవడానికి ప్రయత్నించింది. ఆమె మనను కొంచెం కుదుటపడింది. గుండె బరువు కొన్ని టన్నులు తగ్గినట్లనిపించింది.

